రెండు టిప్పర్లు, జేసీబీ సీజ్

సోమేశ్వర్‌లో మొరం తవ్వకాలపై దాడులు నిర్వహిస్తున్న అధికారులు

బాన్సువాడ రూరల్, మార్చి 7 : అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, జేసీబీని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో దర్జాగా మొరం దందా శీర్షికన శుక్రవారం ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, మైన్స్ అధికారులు స్పందించారు. బాన్సువాడ మండలంలోని స్టోన్ క్రషర్ సమీపంలో అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను మైన్స్ అధికారులు పట్టుకొన్నారు. మధ్యాహ్నం బాన్సువాడ తహసీల్దార్ వరప్రసాద్ సోమేశ్వర్ గ్రామంలోని వాసుదేవుపల్లి శివారులో మొరం నింపుకొని వెళ్తున్న టిప్పర్‌ను పట్టుకోగా, రాత్రి మైన్స్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి సోమేశ్వర్, కొల్లూర్ గ్రామ శివారులో పర్యటించారు. మొరంను తవ్వుతున్న జేసీబీని వాల్టా చట్టం కింద సీజ్ చేసినట్లు తెలిపారు. రెండు టిప్పర్లను పోలీస్‌లకు అప్పగించినట్లు మైన్స్ ఏడీ నగేశ్ తెలిపారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల సందర్శన

బీబీపేట్, మార్చి 7 : దోమకొండలోని ప్రభుత్వ దవాఖాన, బీబీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుకిరణ్ శుక్రవారం సందర్శించారు. ఫార్మసీ, ల్యాబ్ ఇన్ వార్డు గదులను పరిశీలించి అనంతరం జన ఔషధి దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

కామారెడ్డి, మార్చి 7 : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జ్యోష్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

బీబీపేట్, మార్చి 7 : ఈ ఎండాకాలంలో ఏ గ్రామంలో కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ ఏఈ, పంచాయతీ కార్యదర్శికి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. బీబీపేట మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బీబీపేట గ్రామ పంచాయతీకి సంబంధించిన ఓపెన్ వెల్‌ను పరిశీలించారు. ఓపెన్‌వెల్‌పై జాలిమూత ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతనంగా చేపడుతున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్‌నాయక్, మండల ప్రత్యేకాధికారి సతీశ్‌యాదవ్, ఏడీ శ్రీనివాస్, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీవో అబ్బాగౌడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలన

కామారెడ్డి, మార్చి 7 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అదనపు కలెక్టర్ విక్టర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. కార్యక్రమంలో తహసీల్దార్ జనార్దన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనిల్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

అవార్డు అందజేత

భిక్కనూరు/బీబీపేట్(దోమకొండ), మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో భిక్కనూరు మండల సమాఖ్యకు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను జిల్లా స్థాయి ప్రథమ అవార్డు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అందజేసినట్లు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ అవార్డును మండల సమఖ్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి విజయ, ఏపీఎం శ్రీనివాస్, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ పద్మ అందుకున్నారు. దోమకొండ మండల సమాఖ్యకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా స్థాయి ద్వితీయ అవార్డు కలెక్టర్ అందజేసినట్లు ఏపీఎం రాజు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కామారెడ్డి జిల్లాకు చెందిన టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రా నంద్ హాజరయ్యారు.

రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా జైపాల్ రెడ్డి

కామారెడ్డి, మార్చి 7 : కామారెడ్డి రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన ఆర్‌కే కళాశాల కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్‌లో ఆయనను క్లబ్ సభ్యులు శుక్రవారం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాజనర్సిహారెడ్డి, సభ్యులు డాక్టర్ బాల్‌రాజ్, ధనుంజయ, బాలకిషన్, సత్యనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, నాగభూషణం, చంద్రశేఖర్, శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

రాజంపేట్, మార్చి 7 : మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో శుక్రవారం చోరీ ఘటన చోటు చేసుకున్నదని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఎస్సై వివరాలు ఇలా ఉన్నాయి. రాజంపేట గ్రామానికి చెందిన మాణిక్య రాజమణి ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి తాళం వేసి కామారెడ్డిలో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లింది. తిరిగి శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉందని, బెడ్‌రూంలోకి వెళ్లిచూడగా బీరువాలోని బట్టలు, నగల పెట్టె కింద పడి ఉన్నాయని, మూడున్నర తులాల బంగారు నెక్లెసు, రూ.పదివేలు ఎత్తుకెళ్లారు. మాణిక్య రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఘనంగా సైన్స్ దినోత్సవం

కామారెడ్డి, మార్చి 7 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, సైన్స్ ఉపాధ్యాయులు మానస, శ్రీనివాస్, సాయిలు, నవీన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

విద్యుత్ కొరత లేకుండా చర్యలు

బాన్సువాడ, రూరల్ మార్చి 7 : వేసవిలో విద్యుత్ కోతలు ఉండకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఈ గంగాధర్ తెలిపారు. విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు శుక్రవారం బాన్సువాడ మండలంలోని బుడ్మి, కోనాపూర్, తాడ్కోల్ గ్రామాల్లో రెండు చొప్పున 25 కేవీ అదనపు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ సీఎండీ ఆదేశాల మేరకు విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపుతో ఎలాంటి విద్యుత్ కోతలు ఉండవని చెప్పారు. ఆయన వెంట ఏడీఈ సంజీవ్‌రావు, ఏఈ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

మాచారెడ్డి, మార్చి 7 : రైతులు వ్యవసాయ బావుల వద్ద అప్రమత్తంగా ఉండాల విద్యుత్‌శాఖ డీఈ కల్యాణ్ చక్రవర్తి అన్నారు. పాల్వంచ మండల కేంద్రంలో పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో వెల్పుగొండ ఏఈ, జ్యోతి, సౌమ్య, ఎల్ఐ సిద్ధిరాములు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

సంక్షిప్తంగా..

- **కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు** - కామారెడ్డి, మార్చి 7 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇంగ్లిష్ పేపర్-1కు మొత్తం జనరల్ 7,347 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 7,116 మంది హాజరయ్యారని 231 మంది గైర్హాజరైనట్లు ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. ఒకేషనల్ 1,990 మందికిగాను 1,837 మంది హాజరుకాగా 153 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.
- **నిర్మాణ పనుల పరిశీలన** - బీబీపేట్(దోమకొండ), మార్చి 7 : దోమకొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపడుతున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను జడ్పీ సీఈవో చందర్‌నాయక్ పరిశీలించారు. మహిళా శక్తి క్యాంటీన్, మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- **మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పట్టాలి** - మాచారెడ్డి, మార్చి 7 : పాల్వంచతోపాటు వాడిలో నర్సరీని మండల ప్రత్యేకాధికారి సతీశ్‌యాదవ్ శుక్రవారం పరిశీలించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పట్టాలని సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు.
- **ఇసుక ట్రాక్టర్ పట్టివేత** - మాచారెడ్డి, మార్చి 7 : పాల్వంచ మండలం బండరామేశ్వర్‌పల్లి గ్రామశివారు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని, ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

పెద్దకొడప్‌గల్, మార్చి 7: బాధితుల సౌకర్యార్థం నేడు(శనివారం) నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మహేందర్ ఒక ప్రకటనలో సూచించారు. బాన్సువాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉంటుందని, రాజీ పద్ధతిలో కేసులను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారి

గాంధారి, మార్చి 7: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండ తీవ్రత పెరుగుతుండడంతో బస్టాండ్‌లోకి వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సమయపాలన పాటించాలి

విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈవో

పెద్దకొడప్‌గల్, మార్చి 7: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని బేగంపూర్, పోచారం తండా, చిన్న తక్కడ్‌పల్లి, జగన్నాథ్‌పల్లి పాఠశాలలను ఆయన శుక్రవారం సందర్శించారు. పాఠశాలల్లో రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.

'డబుల్' ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

పెద్దకొడప్‌గల్, మార్చి 7: మండలంలోని చిన్న తక్కడ్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పనులు జరుగుతున్న క్రమంలో దశల వారీగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గాంధారిలో సన్మానం పొందిన మహిళా కార్యదర్శులు

ఎల్లారెడ్డి ఏడీఏ రత్నకు సన్మానం

నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లిలో..

- **మండలాల్లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**
- **పలువురు మహిళలకు సన్మానం**

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 6: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పలు మండలాల్లో మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర రంగాల్లో రాణించిన వారిని సన్మానించారు. ఎల్లారెడ్డిలోని ఐసీడీఎస్ కార్యాలయంలో టీఎన్జీవోస్ అధ్యక్షుడు లచ్చిగారి మహిపాల్ అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. ఏడీఏ రత్న, సీడీపీవో స్వరూప, టీఎన్జీవోస్ కార్యదర్శి శరణ్, కోశాధికారి రవీందర్, వైస్ ప్రెసిడెంట్ రాజాగౌడ్, శ్రీకాంత్, నర్సింహులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళా ఉద్యోగులను ఎంపీడీవో గంగాధర్ సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి జ్యోతి, హెచ్ఎం దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలం పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బందిని ఎంపీడీవో ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. ఆదర్శ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా మగ ఉపాధ్యాయులు సొంతగా భోజనం తయారు చేసి మహిళా ఉపాధ్యాయినులకు వడ్డించారు. లింగంపేట మండలంలోని నల్లమడుగు, శెట్పల్లి గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయినులను సన్మానించినట్లు ఎంఈవో షౌకత్ అలీ తెలిపారు. శెట్పల్లిలో మండల వైద్యాధికారి హిమబిందు, డాక్టర్ నవీన, సహకార బ్యాంకు సహాయ మేనేజర్ స్వప్న, కానిస్టేబుల్ దివ్య, వ్యాపారవేత్త మంజుల, కాంప్లెక్స్ హెచ్ఎం వసుధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మంజుల వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. గాంధారి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ మహిళా కార్యదర్శులతోపాటు ఈజీఎస్ మహిళా సిబ్బందిని ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్, ఎంపీడీవో రాజేశ్వర్ సన్మానించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మీనారాయణ, ఏపీవో శృతి, సూపరింటెండెంట్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ భక్తీయారొద్దీన్, జూనియర్ అసిస్టెంట్ శరత్, గాంధారి పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (అటానమస్)లో మహిళా అధ్యాపకులను సన్మానించారు. అహల్యాబాయి హోల్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, అకడమిక్ కో-ఆర్డినేటర్ హన్మాండ్లు, రమేశ్‌బాబు, రేవతి అధ్యాపకులు పాల్గొన్నారు. బిచ్కుందలోని జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి భార్గవికి న్యాయవాదులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బిచ్కుంద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్ పటేల్, న్యాయవాదులు మల్లేశ్వర్, లక్ష్మణ్ రావు, శ్రీనివాస్, రాజేశ్వర్ దేశ్‌ముఖ్, విఠల్‌రావు, మహమూద్, విఠల్ తదితరులు పాల్గొన్నారు. మద్నూర్‌లో జూనియర్ అసిస్టెంట్ కస్తూరి కావేరిని తహసీల్దార్ ముజీబ్ సన్మానించారు. నాయబ్ తహసీల్దార్ భరత్, ఆర్ఐ శంకర్, సిబ్బంది హన్మాండ్లు, రవి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట మండలంశెట్పల్లిలో మహిళా టీచర్లకు..

బిచ్కుందలో జడ్జి భార్గవిని..

మద్నూర్‌లో జూనియర్ అసిస్టెంట్ కావేరిని..

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

గాంధారి, మార్చి 7: బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారికి చెందిన ఒడుసుల సాయిలు గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో ప్రభుత్వ దవాఖాన వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అతడికి గాయాలు కాగా చికిత్సకు తరలించే సమయంలో మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజాంసాగర్, మార్చి 7: మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా జి.అనిత, కార్యదర్శిగా జి.సావిత్రి, కోశాధికారిగా కృష్ణవేణి ఎన్నికయ్యారు. సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ జగదీశ్, ఏపీఎం రామ్‌నారాయణ గౌడ్, ఆయా గ్రామాల వీవోఏలు, సీసీలు, అకౌంటెంట్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిజాంసాగర్, మార్చి 7: మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ, గున్కుల్, తున్కిపల్లి, గాలిపూర్, తెల్గాపూర్ గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం ప్రారంభించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా ఇంద్రసేన

బాధ్యతలు చేపడుతున్న ఇంద్రసేన

నాగిరెడ్డిపేట, మార్చి7: మండల ప్రత్యేకాధికారిగా ఇంద్రసేన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏడాది కాలంగా ఎల్లారెడ్డి ఏడీఏ రత్నం నాగిరెడ్డిపేట మండల ప్రత్యేకాధికారిగా విధులను నిర్వహిస్తున్నారు. ఆమెస్థానంలో మాల్తుమ్మెద విత్తన క్షేత్రం ఏడీఏగా పనిచేస్తున్న ఇంద్రసేనకు బాధ్యతలను అప్పగించినట్లు ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు.

పరీక్షా కేంద్రం ఏర్పాటు

లింగంపేట, మార్చి 7: లింగంపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఎంఈవో షౌకత్ అలీ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలకు కొత్తగా పదో తరగతి పరీక్షా కేంద్రం మంజూరైనట్లు ఆయన తెలిపారు. తగిన వసతులు ఉన్నాయా అని పరిశీలించారు. ఆయనవెంట పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాములు, సీఆర్పీ గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ నాలుగు గ్రూపులుగా చేయాలి

లింగంపేటలో డప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్/ లింగంపేట, మార్చి 7: ఎస్సీ వర్గీకరణ మూడు కాకుండా నాలుగు గ్రూపులుగా చేయాలని ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలోని కమ్యూనిటీ హాలు వద్ద ఏర్పాటుచేసిన మాదిగ డప్పుల కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలోని లోపాలను సరిచేయడానికి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్నారు. మాదిగల నుంచి ఇద్దరికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం మార్చి 10వ తేదీ వరకు అన్ని మండలాల్లో డప్పుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పద్మారావు, శివానందం, తోట సాయిలు, ఆగమయ్య, గోపాల్, కిష్టయ్య, సాయిలు పాల్గొన్నారు. లింగంపేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పుల ప్రదర్శన నిర్వహించారు. జనాభా ప్రతిపాదికన రాజకీయాల్లో రిజర్వేషన్లను 9 నుంచి 11శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల శాఖ నెల్లూరి గంగారాం, మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు ద్యామని భూపతి, లెగ్గల రాజు, సాయిలు, అల్లూరి, గన్నారం సాయిలు, లక్ష్మయ్య, రాజయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

లింగంపేట, మార్చి 7: లింగంపేటలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. బొల్లు సత్యనారాయణ, భాస్కర్‌గౌడ్, ఆకుల సంతోష్, తాటిపాముల భాగ్య ఇంటికి వెళ్లి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్‌గౌడ్, నగేశ్, రాజు, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

రామారెడ్డి, మార్చి 7: మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన గజ్జల లింగం గతంలో విద్యుత్ షాక్‌తో మరణించాడు. బాధిత కుటుంబానికి విద్యుత్ శాఖ రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కల్లూరి రఘోత్తంరెడ్డి, రెడ్డి నాయక్, బండి ప్రవీణ్ పాల్గొన్నారు.

లింగం కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి

పిట్లంలో పోలీసుల కవాతు

పెద్దకొడప్‌గల్, మార్చి 7: పిట్లంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కవాతు నిర్వహించారు. స్థానిక బాన్సువాడ రోడ్డులోని శివాజీ చౌరస్తా నుంచి ప్రధాన వీధుల్లో కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా బాన్సువాడ సీఐ రాజేశ్ మాట్లాడుతూ.. విపత్కర పరిస్థితులు, అత్యవసర సమయంలో ఆర్‌పీఎఫ్ అండగా ఉండి సేవలు అందిస్తుందని తెలిపారు. ఎస్సై రాజు, సిబ్బంది పాల్గొన్నారు.